

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:22 (బుధవారం)
సెహరీ
ఉ. 4:59 (గురువారం)

ట్రామా కేర్ సెంటర్‌ను

## ఏర్పాటు చేయండి



ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, మార్చి 11, మేజర్ న్యూస్: రహదారి ప్రమాదాలు, అగ్నిప్రమాద ఘటనలు, విషపు గాలుల ప్రభావం వంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో బాధితులకు మొదటి గంటలో వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు.

మిగతా 2లో...

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 12 మార్చి 2025
పేజీలు 8

# ఎగ్జిబిషన్ సొసైటీ పూర్వ వైభవానికి కృషి



### వనరుల సద్వినియోగంతో కార్యకలాపాలకు పునరుత్తేజం : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 11, మేజర్ న్యూస్ :** దశాబ్దాల చరిత్ర ఉన్న కృష్ణా పారిశ్రామిక, వ్యవసాయ ఎగ్జిబిషన్ సొసైటీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, సొసైటీ కార్యకలాపాలకు జవసత్వాలు తెచ్చేందుకు సమగ్ర కార్యాచరణ అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులతో సమావేశమయ్యారు. 1975 మొదలు సొసైటీ కార్యకలాపాల్లో చోటు చేసుకున్న ఘటనలను సభ్యులు వివరించారు. కలెక్టర్ నేతృత్వంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ నిర్వహణతో పాటు వివిధ సందర్భాల్లో సొసైటీ ద్వారా మిగతా 2లో

మొగులూరు రోడ్డుకు

## మోక్షం ఎప్పుడు?

ఏటిపట్టు గ్రామాలకు వెళ్లే రోడ్డు అధ్వానం



కంచికచర్ల, మార్చి 11, మేజర్ న్యూస్ : కంచికచర్ల నుండి చెవిటికల్లు, మొగులూరు, ఎస్ అమరవరం, బత్తినపాడు వెళ్లే రోడ్డు అద్వానంగా తయారై ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఈ రోడ్లను బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎస్ అమరవరం వెళ్లే రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉంది. గోతులు పడి కనీసం ద్విచక్ర వాహనాలు సైతం సక్రమంగా వెళ్లే పరిస్థితి లేదు అనటంలో అతిశయోక్తి లేదు. వాహన దారులు నిత్యం ప్రమాదాలకు గుర్రై గాయాల పాలవుతున్నారు. ఎస్. అమరవరం వెళ్లడానికి ఈ రోడ్డు తప్ప మరో దిక్కు లేదు. మిగతా 2లో...



## ప్రోత్సహించేందుకే..

### జల క్రీడల శిక్షణ కేంద్రం ఏర్పాటు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు రూ.2 కోట్ల నిధులతో నాగాయలంకలో జల క్రీడల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. 2లో..

- ఎక్కడా లేని క్రీడా ప్రతిభ ఈ ప్రాంతంలో దాగివుంది
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ
- నిర్మాణానికి రూ.2 కోట్ల జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు

విజయవాడ వరద బాధితులకు

## సాయం ఇంకెప్పుడు అందిస్తారు



ఆపరేషన్ బుడమేరు పనులు ఎక్కడ దాకా వచ్చాయి

ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ 2

మహిళా సాధికారతకు

## పెద్ద పీట

2

ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు, మేజర్ న్యూస్ : మహిళా సాధికారతకు, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని పామర్రు శాసనసభ్యులు కుమార్ రాజా పేర్కొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

### ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి

మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడారు. నందిగామ నియోజకవర్గం నేషనల్ హైవే జాతీయ రహదారితో అనుసంధానమై ఉందని, ఈ రహదారులపై నిత్యం ఏదో ఒక ప్రమాద ఘటన చోటు చేసుకుంటుండగా. క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోతున్నారు.వందల సంఖ్యలో గాయాల పాలవుతున్నారు. ప్రమాద ఘటనల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు నందిగామలో కమ్యూనిటీ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ద్వారా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### ఎగ్జిబిషన్ సొసైటీ పూర్వ వైభవానికి కృషి

చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను కూడా వివరించారు. విద్యా రంగంలోనూ సొసైటీ భాగస్వామ్యాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ సమగ్రాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించిందని, ఇలాంటి నగరంలో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యకలాపాలను క్రియాశీలం చేసి, నూతనుత్తేజం తెచ్చేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. సొసైటీ వనరులను సమర్ధవంతంగా వినియోగించడం ద్వారా ఆధునికతకు అనుగుణంగా ఎగ్జిబిషన్ల నిర్వహణపై దృష్టిసారించడం జరుగుతుందన్నారు. సొసైటీలోని సీనియర్ సభ్యుల ఆలోచనలకు తోడు పరిశ్రమలు మొదలు వివిధ రంగాల్లోని యువ శక్తి భాగస్వామ్యంతో సొసైటీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. సొసైటీ ద్వారా ఎప్పటికప్పుడు క్రమంతప్పకుండా ఎగ్జిబిషన్ల నిర్వహణకు తద్వారా నగరంలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు సమష్టి కృషి, పటిష్ట ప్రణాళిక అవసరమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి జీవీ రామారావు, జాయింట్ సెక్రటరీ డా. రామ్‌ప్రసాద్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మొగులూరు రోడ్డుకు మోక్షం ఎప్పుడు?





మొగులూరు వెళ్లాలంటే ఈ రోడ్డు మాత్రమే దగ్గరగా ఉంటుంది. ఈ రోడ్డు గోతులు పడి ఉండటం వలన ఎస్.అమరవరం, వేములపల్లి, పెండ్యాల ఈ గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణం నరకప్రాయంగా మారింది.మొగులూరు మున్నలూరు, చెవిటికల్లు వరకు రోడ్ల అద్వానంగా ఉండటంవల్ల ప్రజలు ప్రయాణించలేని పరిస్థితులు దాపరించాయి. ఇప్పటికైనా ఈ రోడ్లకు మరమ్మతులు చేయాలని ఏటిపట్టు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### విజయవాడ వరద బాధితులకు సాయం ఇంకెప్పుడు అందిస్తారు



**నందిగామ, మార్చి 11, మేజర్ న్యూస్:** బుడమేరు వరదలలో ముంపుకు గురైన బాధితులు విజయవాడలో సాయం కోసం రోడ్డెక్కారని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్అన్నారు.మంగళవారం ఆయన ఈ అంశంపై మండలిలో మాట్లాడుతూ. విజయవాడలో వరద బాధితులందరికీ సాయం అందలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు.పరిహారం అందని బాధితులకు వరద సహాయం ఇంకెప్పుడు అందజేస్తారని.మంత్రులను ప్రశ్నించారు.గతంలో వరద సహాయం అందలేదని నేరుగా వందలాదిమంది కలెక్టర్ ఆఫీసుకు వచ్చి బాధితులు పిటిషన్ లు అందజేశారని తెలిపారు. విజయవాడ కంచరపాలెంలో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం అందలేదని బాధితులంతా రోడ్డుపై ధర్నా చేస్తే. లాఠీ చార్జ్ నిర్వహించారని అన్నారు. విజయవాడకు భవిష్యత్తులో వరదలు రాకుండా.నెదర్లాండ్స్ దేశంలో మాదిరిగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామని. ఆనాడు ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రులు. "ఆపరేషన్ బుడమేరు" నిర్వహిస్తామని ప్రకటనలు చేశారని.ఆ పనులు ఎక్కడ దాకా వచ్చాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరదల సమయంలో విరాళాల రూపంలో ప్రభుత్వానికి ఎంత వచ్చాయి. ప్రభుత్వం ఎంతమంది బాధితులకు పరిహారం అందజేసింది. ఇంకా ఎంతమందికి పరిహారం అందాలి. ఎన్ని పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయి. వారికి సహాయం ఇంకా ఎప్పుడూ అందిస్తారు. అని ప్రశ్నించారు. వరద సహాయం పై కమిటీ వేయాలని శాసనమండలిలో డిమాండ్ చేశారు.

# ప్రోత్సహించేందుకే జల క్రీడల శిక్షణ కేంద్రం ఏర్పాటు



(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం ఆయన స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి నాగాయలంకలో జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ రూ.2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా లేని క్రీడా ప్రతిభ ఈ ప్రాంతంలో అధికంగా ఉందని, ఇది దేశానికే ఎంతో గర్వకారణమన్నారు. కయాకింగ్, కేలోయింగ్ వంటి క్రీడల్లో రాణించేవారు తీర ప్రాంతంలోనే దొరుకుతారని, ఆ విధంగా జిల్లాలో అటువంటి క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఎంతో క్రీడ ప్రతిభ ఉన్న ఈ ప్రాంతం నుంచి గొప్ప క్రీడాకారులను తయారు చేసేందుకు, వారికి క్రీడా వసతులను కల్పించడంలో భాగంగా నేడు జల క్రీడల శిక్షణ కేంద్ర నిర్మాణ పనులను పున ప్రారంభించుకోవడం గొప్ప శుభపరిణామన్నారు. ఈ భవన నిర్మాణం వేగంగా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్ వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే విధంగా క్రీడాకారులను ప్రోత్సహించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎలాంటి కోచ్ లేకుండానే తన తండ్రి సహకారంతో జల క్రీడల్లో స్థానిక క్రీడాకారిణి నాగిడి గాయత్రి జాతీయస్థాయిలో గొప్పగా రాణించి ఎన్నో పథకాలను సాధించిందని, అలాంటి క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించి ప్రభుత్వం తరఫున చేయూతనందిస్తామన్నారు. భవిష్యత్తులో దేశానికి క్రీడారంగంలో కీర్తి ప్రతిష్టలు తెచ్చే కేంద్రంగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే భవనంగా తీర్చిదిద్ది వేగంగా, నాణ్యతతో నిర్మాణాలను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు.

### జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం : ఎమ్మెల్యే మండలి



అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లేందుకు జిల్లా కలెక్టర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దివిసీమ ప్రాంత అభివృద్ధికి గతంలో బీఆర్ మీనా, ప్రభాకర్ రెడ్డి వంటి కలెక్టర్లు అంకితభావంతో పనిచేశారని, అదే బాటలో వారికంటే మిన్నగా నేడు కలెక్టర్ బాలాజీ అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. కోతకు గురైన ఎదురుమొండి గొల్లలమోద కరకట్ట బలోపేతానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిధులను మంజూరు చేశారని, త్వరలో వాటికి సంబంధించిన పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధుల మంజూరుకు ముఖ్యకారణం కలెక్టరేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అర్జున అవార్డు గ్రహీతలు కామినేని ఈశ్వరరావు, జమల పిచ్చయ్య వంటి ఎంతో మంది గొప్ప క్రీడాకారులను ఈ ప్రాంతం అందించిందని, అదే బాటలో జల క్రీడల్లో రాణిస్తున్న ఈ ప్రాంతవాసి నాగిడి గాయత్రి అంతర్జాతీయ స్థాయిలో గొప్పగా రాణించి దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జల క్రీడల రాష్ట్ర అధ్యక్షుడు కే వెంకటేశ్వరరావు, జల క్రీడల జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి కోడె ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు తెలుగుదేశం పెద్ద పీట

(మొదటిపేజీ తరువాయి)



2025- 26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో మహిళా సంక్షేమానికి 4,432 కోట్ల రూపాయలు కేటాయించడమే ఎందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందన్నారు. ఇంటిని సమర్ధవంతంగా నడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబునాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకై డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారని తెలిపారు. మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారన్నారు. 2025 -26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళల బడ్జెట్ అని చెప్పుకోవచ్చని, మహిళల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలోని మహిళల సాధికారతకు బాటలు వేస్తుందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్ లో వారికీ అన్యాయం చేశారని, కేటాయింపు నిధులన్నీ కమిషన్ల కోసమే తప్పించి మహిళా సంక్షేమానికి ఉపయోగపడింది ఆవగింజంత ఎలాయినా లేదని విమర్శించారు. మహిళలను దగా చేసిన జగన్ రెడ్డి తల్లీ, చెల్లిని గెంటేసిన వాడికి మహిళలను అక్క, చెల్లి అనే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడని పేర్కొన్నారు. సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేశారని, నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పాడుబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారన్నారు. అంగన్ వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమేనని తెలిపారు. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోందన్నారు. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారని, మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ ప్రధాన కారణమన్నారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని రూ.5 లక్షల వరకు అమలు చేస్తే, రూ.10 లక్షలకు పెంచుతానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కుదించాడని, ఆ రూ.3 లక్షలకు వడ్డీ కూడా కేంద్రమే భరించింది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చింది సున్నా అన్నారు. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డికి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత ఉందా? అంటూ ప్రశ్నించారు. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్నబుడ్డిలో రూ.70వేలు గుంజుకున్నాడని ఎద్దేవా చేశారు. మహిళల్ని పారిశ్రామికంగా ప్రోత్సహించే పారిశ్రామిక రాయితీలు ఎగ్గొట్టారని, ఆడ బిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్లి కానుక రద్దు చేశారని, బాలికల చదువుల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తెచ్చిన బడికొస్తా సైకిళ్ల పంపిణీ రద్దు చేశారని వివరించారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి మహిళనూ సురక్షితంగా ఇంటికి చేర్చే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ని దూరం చేసాడన్నారు. గిరిజన ప్రాంతాల్లోని మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు నిలిపేశారని, గిరిజన గర్భిణీల వసతి గృహాలను నిర్వీర్యం చేసాడని అన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు నాశనం చేశారని, దిశ పేరుతో డ్రామా తప్ప జగన్ పాలనలో ఆడ బిడ్డకు రక్షణగా నిలిచే రక్షణ వ్యవస్థ ఎక్కడుందని ప్రశ్నించారు. కూటమి పాలనలో మహిళలకు ఆర్థిక స్వావలంబన వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, జగన్ హయాంలో గడిచిన ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3 లక్షలు కాగా చంద్రబాబు ప్రభుత్వం దాన్ని రూ. 5 లక్షలకు పెంచిందన్నారు. ఇందుకోసం 2024-25 బడ్జెట్ లోనే సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రాలోని ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఒక్కో సభ్యురాలికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వడ్డీ రాయితీ రుణాలను ప్రభుత్వం త్వరలో రూ. 10 లక్షలకు పెంచనుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా కూటమి ప్రభుత్వం పెట్టుబడి రాయితీని 35% నుంచి 45%కు పెంచిందని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టిందని, అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించిందని కుమార్ రాజా వివరించారు.

### చెమట, వేడి వలన జుట్టు రాలేసమస్యకు పరిష్కారంగా

# ఈ వేసవిలో ఆయుర్వేద హెయిర్ ఆయిల్ రొటీన్ తప్పనిసరి!






**విజయవాడ, మార్చి 11, మేజర్ న్యూస్ :** శతాబ్దాలుగాప్రభావవంతంగా నిరూపించబడిన నివారణల సంపదను ఆయుర్వేదం అందిస్తుంది. డాక్టర్ శిల్పా వోరా, చీఫ్ ఆర్ & డి ఆఫీసర్, మారికో, ఆయుర్వేదంలోని ప్రాచీన, శాస్త్రీయంగా సమర్థితమైన నూనె తయారీ ప్రక్రియ. ఇది ప్రత్యేకంగా జుట్టు రాలడాన్ని తగ్గించడంలో, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రక్రియలో ఉపయోగించే మూలికలు మూడు దోషాలను – వాత, పిత్త,కఫ – సమతుల్యం చేసేలా జాగ్రత్తగా ఎంపిక చేయబడతాయి. ఈ దోషాల్లో అసమతుల్యత వలన తరచుగా జుట్టు రాలటం, పలచబ డటం, చిక్కులు ఏర్పడటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇంకా, డాక్టర్ వోరా వివరిస్తూ, “భృంగరాజ్, అమ్లా, బ్రాహ్మి, వేప వంటి 25 ఆయుర్వేద మూలికల సమృద్ధమైన మిశ్రమాన్ని, కొబ్బరి ఆధారితజుట్టు నూనెతో కలిపి, తీవ్రమైన పోషణను అందించేలా రూపొందించబడింది. ఈ శక్తివంతమైన పదార్థాలు జుట్టు మూలాలను బలపరిచి, రక్త ప్రసరణను మెరుగుపరిచి, విచ్ఛిన్నతను తగ్గించి, సహజంగాజుట్టు మందాన్ని పెంచడంలో సహాయపడతాయి,” అని అన్నారు. ఈ పద్ధతి మూలికల యొక్క ముఖ్యమైన పోషకాలను సంరక్షిస్తుంది, వేసవి-ప్రేరిత జుట్టు రాలడాన్ని పరిష్కరించడంలో నూనెను మరింత ప్రభావవంతంగా చేస్తుంది. డాక్టర్ వోరా తైలా పాక విధి సాంకేతికతతో రూపొందించిన పారాచూట్ అడ్వాన్స్డ్ ఆయుర్వేద కొబ్బరి నూనెను సిఫార్సు చేస్తారు. ఈ నూనెకొబ్బరి ఆధారిత జుట్టు నూనెను 25 శక్తివంతమైన ఆయుర్వేద మూలికలతో మిళితం చేస్తుంది, ఇది 30 రోజుల్లో జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది, 90 రోజుల్లో పెరుగుదలను ప్రేరేపిస్తుంది. మూడు నెలల పాటు వారానికి మూడుసార్లు పారాచూట్ అడ్వాన్స్డ్ ఆయుర్వేద కొబ్బరి జుట్టు నూనెను అప్లై చేయడం వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, కొత్త పెరుగుదలను ప్రేరేపించడానికి సహాయపడుతుంది, ఆరోగ్యకరమైన జుట్టుకు సంపూర్ణపరిష్కారాన్ని అందిస్తుంది. ఆయుర్వేదాన్ని స్వీకరించండి,, కఠినమైనవేసవి పరిస్థితులలో కూడా మీ జుట్టును పెరగనివ్వండి..



## భవన నిర్మాణ సంబంధిత జీవోలపై సిబ్బందికి అవగాహన

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 11, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ సంబంధిత జీవోలపై సిబ్బందికి మంగళవారం సాయంత్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమం కల్పించారు విజయవాడ నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణాల సంబంధించిన జీవోలపై, సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లు, వ్యాపారవేత్తలకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా కల్పించిన సౌకర్యాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ప్లాన్లను దరఖాస్తు చేసుకునే ప్రక్రియ వంటి విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ రాజమహేంద్రవరం శ్రీనివాసులు, డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గిరి, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఇంజనీర్లు ఆర్కిటెక్టు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



**పెడన మేజర్ న్యూస్ :** పేదల పార్టీ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 14న తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో జరగబోయే జనసేన అధినేత,, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమ బహిరంగ సభకు పెడన నియోజకవర్గం నుండి భారీగా అభిమానులు కార్యకర్తలు నాయకులు తరలి రావాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్, ఆవిర్భావ సభ మీడియా కమిటీ కోఆర్డినేషన్ సభ్యుడు దాసరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పెడన నియోజకవర్గ నాలుగు మండలాల నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి ప్రభుత్వ నాయకులు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భారీగా తరలి రావాలని అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన తొలి సభ కాబట్టి కార్యకర్తలు సభను విజయవంతం చేయాలని కోరారు. జనసేన పార్టీ పేదల పార్టీ అని ఆ పార్టీ సిద్ధాంతాలు నేడు అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. నూటికి నూరు శాతం విజయం సాధించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు.

# జివో నంబర్ 5,6 ల నిలుపుదల హర్షణీయం



**విజయవాడ, మార్చి 11, మేజర్ న్యూస్ :** ఆటోనగర్ వాసులను నిద్ర లేకుండా చేసిన జి.వో నంబర్ 5,6 లు నిలపు చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ “ఎంఎస్ఎంఇ” ఇండస్ట్రీస్ అసోసియేషన్ విజయవాడ సభ్యులు అన్నారు. మంగళవారం ఆటోనగర్ లోని అసోసియేషన్ విజయవాడ ఆటో క్లస్టర్ ట్రేడ్ సెంటర్ బిల్డింగ్ ఇఆర్ మలినేని నారయణ ప్రసాద్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ జివో నంబర్ 41 తెచ్చిన ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు కి,ఎంపి శివ నాథ్కు, ఎమ్మెల్యే గద్దె రాంమోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. యాభై సంవత్సరాల క్రితం ఏపిఐఐసి వారినుండి అప్పట్లో మార్లెట్ రేటుకంటే ఎక్కువ వెచ్చించి ఆటోనగర్ లో పరిశ్రమల కోసం భూములను కొనుక్కొని గొప్ప అభివృద్ధిని తీసుకొని రావడానికి, ఆటోనగర్ వాసులు కృషి చేసి, ఆసియాలోనే గొప్ప ఆటోనగర్ గా పేరు తెచ్చిన ఘనత మన ఆటోనగరిది. కోఆర్డనేట్ గ్రూప్ పాలసి పేరుతో గత ప్రభుత్వము జీవో నెంబర్ 5,6 లు అమలు లోకి తీసుకోని వచ్చురు. ఆటోనగరలముల చుట్టూ పట్టనము అభివృద్ధి అయిననందున ప్లోట్లను మార్కెట్ విలువలో 50 శాతము ఇంపాక్ట్ ఫీజు, ఇతర ఛార్జీలు చెల్లించి కమర్షియల్ గా మార్చుకోమని వత్తిడి తెచ్చేరు. 50 శాతం కట్టి కమర్షియల్ చేసుకోవాలని చెప్పడం, దీనికి లాండ్ కన్వర్షన్ చార్జీలు ఏగస్ట్రా దారుణమన్నారు మొయలేని భారమని, ఇక్కడ అందరూ చిన్న మోటారు మెకానిక్కులు, చిన్న పరిశ్రమలు వున్నందున జీఓ ను నిలుపుదల చేయమని, ఇది పారిశ్రామిక అభివృద్ధికి నిరోదము కాగలదని, వెంటనే రద్దు చేయవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది. పరిశ్రమలు వెరోచోటికి తరలించి కొనస్సాగటము దుర్లభమని, పరిశ్రమలు కాయిలా పడిపోతాయని అందరూ ఆందోళన వ్యక్తము చేశారు. జవహర్ ఆటో నగర్ చిన్న కార్మికులు ఉండే ఆటోనగర్ స్వయం కృషి తో ఏదిగింది. సంవత్సరానికి 1500 కోట్ల రుపాయలు రెవిన్యూ ఇస్తున్నామని అన్నారు.ఎన్నో అటుపోటులకు తట్టుకోని ఇప్పుడే నిలదొక్కుకునే సమయంలో ఖాళి చేయమని చెప్పారని అన్నారు.

ఆటో నగర్ తో ఈ ఏరియల్ వారందరికీ అనుబందం ఉందన్నారు. ప్రభుత్వము వినని క్రమంలో హైకోర్టుకు వెళ్ళడంతో హైకోర్టు వారు యధాస్థితిని కొనసాగించాలని ఫరధర్ ఆర్డర్ వచ్చే వరకు ఇంఫాక్ట్ ఫీజు,కోఆర్డనేట్ పాలసిని కాని ఇంప్లిమెంట్ చేయవద్దని తెలిపారని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి పారిశ్రామిక ప్రగతికి జివో 41 తీసుకువచ్చారని అభివృద్ధి కి అటంకంగా ఉన్న 5,6 జివోలను రద్దు చేశారని అన్నారు. అలాగే ఓపెన్ లాండ్, వేకేండ్ లాండ్ టాక్స్ లు సెట్ బ్యాక్ టాక్సులను 100శాతం నండి 16 వందల శాతం పెంచిందని ఆటాక్సులపై కూడ ప్రభుత్వంతో చర్చలు జరిపామని ప్రభుత్వం కూడ సానుకూలంగా స్పందించిందని అన్నారు. ముఖ్యమంత్రి నార చంద్ర బాబు రాష్ట్రంలో ఉన్న ఆటో నగర్ కార్మికులకు సహయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ ఎంఇఎ గౌరవ అధ్యక్షులు బాయన వెంకట్రావు,ఎపి ఎంఎస్ఎంఈ ఐ ఏ జనరల్ సెక్రెటరీ ఎమ్మెస్ రామచంద్రరావు, టీవీ నాగేశ్వరరావు వి ఐ ఈ ఎం ఏ కార్యదర్శి, దుర్గాప్రసాద్ చైర్మన్ ఏపీ ఐ ఐ సి,ఐలా, వినోద్ బాబు చైర్మన్ జెఆర్డీ టాటా ఐలా, మాజీ కార్యదర్శి ఎం ఎస్ ఎం ఇఐఎ,రమేష్. బాబు, సాంబశివరావు, వై మూర్తి,వేంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## వైజాగ్‌ను ప్రకాశవంతంగా మార్చిన బ్లెండర్స్ ప్రైడ్ఫ్యాషన్ టూర్

**గుంటూరు, మార్చి 11, మేజర్ న్యూస్ :** ఫ్యాషన్, టెక్నాలజీ, వినోదాన్ని మిళితం చేసి వైజాగ్‌లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఈ సాయంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోసీ మనసులను దోచుకుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవు తున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్ఫ్యాషన్ టూర్ ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్ యొక్క కలెక్షన్ ఏఐ జనరేటెడ్విజువల్స్, 3డి-మోడల్డ్ ఎలిమెంట్స్, అత్యాధునిక వస్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటియా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వేను సజీవంగా మార్చింది. చెఫ్ మోహమ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు, రిత్విజ్ యొక్క హై-ఎనర్జీ బీట్‌లు శైలి, ఆవిష్కరణ, లయతో కూడిన మంత్రముగ్ధమైన సాయంత్రాన్ని సంపూర్ణం చేశాయి

## సరైన శిక్షణతో మంచి పౌరులను తయారు చేయాలి

### కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్



**విజయవాడ మేజర్ న్యూస్ :** కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్ యన్. సి.సి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష కు 8 ఆంధ్ర నవల్ యూనిట్, 8 ఆంధ్ర ఎయిర్ యూనిట్, 4గర్ల్స్ ఆర్మీ అధికారులతో, అసోసియేట్ ఆఫీసర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిపబ్లిక్ డే వేడుకల లో యన్.సి.సి కెడీట్లు ప్రతిభ కనపర్చాలని యన్.సి.సి తరుపున జాతీయ స్థాయిలో మెరుగైన ప్రావీణ్యం ప్రతిభ పాటవాలు కనపర్చేలా మంచి కెడిట్లను తయారు చేయాలన్నారు. అందుకోసం ప్రతి కళాశాల నుండి యన్.సి.సి అధికారులు సరైన శిక్షణ ఇవ్వాలని యన్.సి.సి ద్వారా కె డేట్స్‌ను మంచి పౌరులుగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బాలెందర్ సింగ్, సింగ్ కమాండింగ్ ఆఫీసర్ కాల్ అజిత్ సింగ్ రాటి, ఇతర యన్.సి.సి అధికారులు 50 మంది పాల్గొన్నారు.



## ఘనంగా లూర్దు మాత మహోత్సవాలు

**నందివాడ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెన్నన పూడి గ్రామంలో ప్రాచుర్యమైనటువంటి పుణ్యక్షేత్రం లూర్దుమాత మహోత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్ననపూడి విచారణ గురు వులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వెన్ననపూడి లూర్దుమాత భక్తులు వేలాదిగా పాల్గొని దర్శించుకున్నారు. 9.10 తేదీలు విజయవంతంగా ఉత్సవాలు జరిగాయి. ఈ రోజు అనగా 11 వ తారీకు కూడా ఈ ఉత్సవాలు విజయవంతం చేసి వేలాదిగా భక్తులు తరలివచ్చి లూర్దుమాత ఆశీస్సులు పొందుతారని భక్తులకు భారీ అన్న సమారాధన కూడా ఏర్పాట్లు చేశామని, ఈ ఉత్సవాలలో ఎటువంటి అసౌకర్యం కానీ గొడవలు ఘర్షణలు కానీ జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఉత్సవా లను ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వా తావరణంలో జరుపుకోవాలని ఎటువంటి గొడవలు అసాంఘిక ఘటనలు కార్యక లా పాలకు తావు లేకుం డా ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయని ఎస్సై శ్రీని వాస్ తెలియజేశారు.





**పోషణభీ పడాయిభీపై అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** పోషణభీ పడాయిభీ కార్యక్రమంలో భాగంగా మార్చి 11 మంగళవారం నుండి 13 గురువారం వరకు అంగన్ వాడీ కార్యకర్తల శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శిక్షణలో మొదటిరోజు మంగళవారం పోషణభీ పడాయిభీ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము, పిల్లల యొక్క మానసిక, శారీరక, బాషా, సాంస్కృతిక, కళాభివృద్ధి, పిల్లల యొక్క నైపుణ్యతలను గురించి, ఇసిసిఇ (ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) గురించి శిక్షణను గుడివాడ ప్రాజెక్ట్ అధికారిణి ఎ.విజయఫ్లోరెన్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిణి పద్మావతి నిర్వహించారు. సూపర్ వైజర్ వి.ఇ. వాణి, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు విద్యారంగంలో అగ్రగామిగా ఉండాలి



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** సెంటెన్స్ హాస్పిటల్ లో మహిళ దినోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ బుస్సా సరిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెంట్ అన్స్ సుపీరియర్ మేరీ ఆంటోనీ హెడ్ సిస్టర్ లైజి జోష్ సిస్టర్ సునీత, ఉమెన్ గ్రూప్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజక వర్గంలోని వివిధ మహిళా సంఘాలు పాల్గొనడం జరిగింది. మహిళా శక్తి గురించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు వివరించారు. ముఖ్యఅతి థిగా పాల్గొన్న మహిళ కళాశాల ప్రిన్సిపాల్ సరిత ప్రతి మహిళ విద్యావంతు రాలు అయితే ఆ కుటుంబం సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని వివరించారు. ఈ సందర్భంగా మహిళలు విద్యారంగంలో అగ్రగామిగా ఉండాలని జగ్గ య్యపేటలో వాగ్దేవి మహిళా కళాశాల 2010 లో నెలకొల్పి దాదాపు 1200 మందికి విద్యను అందిస్తున్నాము అని వివరించారు. కేవలం ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ తో ఇంటర్ డిగ్రీ నర్సింగ్ కోర్సులను అందిస్తూ నూటికి నూరు శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గం మహిళా విద్యార్థులు వినియోగించుకోవాలని వివరించారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహిళలను అతిథులను సన్మానించారు.

## సీపీఎం ప్రజాచైతన్య యాత్ర



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండల సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ప్రజా చైతన్యయాత్ర కార్యక్రమం జరుగుతోంది. మంగళవారం స్థానిక నారాయణరావునగర్ కాలనీలో పార్టీ నేతలు పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. రహదారులు, పారిశుధ్య సమస్యలను పలువురు తెలియచేశారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పార్టీనేతలు నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ, గురుకుల పాఠశాల సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతర్గత రహదారులు, జంగిల్ క్లియరెన్స్ తదితర సమస్యలు ప్రజలు తెలియచేస్తున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ కరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి మండలం లక్ష్మీపురం సబ్ స్టేషన్ పరిధిలోని మంగళాపురం గ్రామంలో బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. కృష్ణనాయక్ తెలిపారు. గ్రామంలో ఆర్డీఎస్ఎస్ పనులకు సంబంధించి విద్యుత్ శాఖ మరమ్మత్తులు, విద్యుత్ స్తంభాలు మార్చాల్సి ఉందన్నారు. ఇందుకోసం మంగళాపురం ఫీడరును నిలుపుదల చేస్తామనీ, మంగళాపురం విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఏపబీఎస్టీప దర్బార్‌లో పదవరోజు ఇఫ్తార్ విందు నిజాం బాబా వెల్లడి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** పీర్ వలి ఏకామిల్ షహన్షహ్ బాబా ఖాదర్ షా ఖాదర్ ఔలియా విజయనగరం షరీఫ్ మహాత్ముల రంజాన్ పదోవ పర్వదిన మహా అన్నసమారాధన ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ జంపని లో ఉపవాస దీక్షపరులకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ విజయనగరం బాబా ఖాదర్ షా ఖాదర్ ఔలియా మహాత్ముల లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహిస్తున్నామని ఈ మహా దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తి ప్రదాత గురుదేవులు (పీర్ ఓ ముర్షిద్ ) హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారిచే ప్రసాదించబడిన ఖాదర్ బాబా వారి పవిత్ర జండా ప్రాంగణం ఆస్తాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపని లో సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ(అతా నిజాం బాబా) ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. దాదా పీర్ వలి ఏ కామిల్ సిరాజుస్సాలికీన్ హుజూర్ హజరత్ బాబా ఖాదర్ష ఖాదర్ ఔలియా విజయనగరం వారు నాగపూర్ లో వేంచిసి ఉన్న ప్రముఖ సూఫీ మహనీయులు హుజూర్ హజరత్ సయ్యద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా వారి ప్రియ శిష్యులు, అలుపెరుగని అన్నదాత సమర్ద సూఫీ మహనీయులు హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు మహాత్ముల వారికి గురుదేవులు అన్నారు. ఖాదర్ వలి బాబా వారి దివ్య ప్రాంగణం సర్వమత సమ్మేళనానికి నిదర్శనం అని పేదల మధ్య ధనికులు, ధనికుల మధ్య పేదలు అంతా సమానత్వమే నని బాబా వారి సరిసమాన దృష్టికి వారి లంగర్ ఖానా ఒక సజీవ తార్కాణంవారి దర్బార్ ఒక విశ్వ శాంతి వేదిక అన్నారు. మనస్సును పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల భగవదానుగ్రహం కలుగుతుందని, కుల, మత, వర్గ భేదం లేకుండా ఎక్కడైతే సరిసమానత్వంగా ఆహారం పంచబడుతుందో అక్కడ దైవం కొలువైఉంటుందని, గురువుని నమ్మి న వారికి భయమేమీ ఉండజాలదని ఖాదరబాబా వారు బోధించేవారు అన్నారు. సూఫీ పుణ్యక్షేత్రాలు అన్ని వర్గాల ప్రజలకు జ్ఞానాన్ని పంచుకునే, మనశ్శాంతిని పెంచే కేంద్రాలుగా ఉన్నాయని. శతాబ్దాలుగా ఔలియాలు ప్రజల కోసం పనిచేసిన నివాస స్థలాలు వివిధ విశ్వాసాల ప్రజల సమిష్టి సాంస్కృతిక వేదికలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఎప్పుడూ ఎవ్వరినీ కష్టపెట్టవద్దని, ఎవరినీ ద్వేషించకూడదని, ఈర్ష్య, అసూయ, విరోధము, పోటీలకు చోటివ్వవద్దుని. హృదయపూర్వకముగా మనం గురువును ప్రేమతో వారిని సర్వ శరణాగతి తో వేడుకొని, భక్తితో వారి పాదములును ఆశ్రయించితే మనకు అత్యంత మేలు జరుగుతుందని చెప్పారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి తొమ్మిది రోజులు పురస్కరించుకొని పదోవ రోజు పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నామని రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన దైవ కృపతో, సూఫీ మహనీయులు ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు (పీర్ ఓ ముర్షిద్ ) హుజూర్ హజరత్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు అతా నిజాం బాబా తెలిపారు.



**పొలం పిలుస్తోందిని సద్వినియోగం చేసుకోండి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ దారులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ పిలుపునిచ్చింది. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఎస్ఎన్ గొల్లపాలెం, కోన గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పొలం పిలుస్తోంది కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ( డి జిటలైజేషన్ )(డిజిటల్ అగ్రికల్చర్ మిషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 12 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యు ఐ డి)ఫార్మర్ రిజిస్ట్రీ రైతులకు అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు.. మచిలీపట్నం మండలంలోని సొంత భూమి కలిగిన రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్ / 1బి ఆధార్ కార్డు లింక్ చేయబడ్డ మొబైల్ నెంబర్ తీసుకొని మీ గ్రామ రైతు సేవ కేంద్రంలో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే పథకాలు (పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ, రాయితీలు, పంటల బీమా, పంట ఋణాలు) వివిధ పథకాలు సేవలు పొందుటకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. కావున ప్రతి సొంత భూమి కలిగిన రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా మీ గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రం లో నమోదు చేయించుకోవాలని తెలియజేస్తున్నామన్నారు.

## సామూహిక ఎలుకల నివారణ చేపట్టండి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** సామూహిక ఎలుకల నివారణ చేపట్టి పంటలను కాపాడుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ టి.మాధవిలత అన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రోమోడయోలోన్ విషపు ఎర తయారు చేసుకునే విధానం, వరి పైరులో వివిధ దశల్లో ఎలుకలు కలుగ జేసెనష్టమును వివరించి, విషపు ఎర తయారీ డెమో చూపించి, తయారు చేసిన విషపు ఎరను రైతాంగానికి పంపిణీ చేశారు. 100 గ్రాములు విషపు ఎర తయారీకి 2 గ్రాముల బ్రోమోడయోలోన్ మందును, 96 గ్రాముల నూకలు ( లేదా) బియ్యం, 2 గ్రాముల నూనె చొప్పున కలిపి ఒక్కొక్క సజీవ బొరియకు 8-10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి బొరియల వద్ద పెట్టాలని ఇదే విధంగా 10 వరోజు, 15 వ రోజు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జి.కెన్నడీ, మండల వ్యవసాయ అధికారి షేక్. టిప్పుసుల్తాన్, ఉద్యాన అధికారి బి. నరేంద్ర, సర్పంచ్ సురేష్,యేలినేని చంద్రశేఖర్ రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు టి.రాజేష్ పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో మండల మహిళా సమాఖ్య సమావేశం



**రెడ్డిగూడెం, మార్చి 11, మేజర్ న్యూస్ :** మండలం లోని మండల మహిళా సమాఖ్య సమావేశాన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామైక్య సంఘాల పనితీరు గురించి మాట్లాడుతూ అన్ని వి ఓ లలో ప్రతి నెల రెండు సమావేశాలు నిర్వహించాలని సమావేశంలోనే పుస్తక నిర్వహణ పూర్తి చెయ్యాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఇది మార్చి నెల కాబట్టి ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్న వి వో లో ఉన్న నగదు పుస్తకాలు వ్రాసుకొని ఆడిటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలి,అలాగే అర్హత ఉన్న ప్రతి సంఘానికి 20 లక్షల బ్యాంకు ఋణాలు అందించాలని ఈ ఓ ఏ లకు తెలియజేయడం జరిగింది. స్త్రీనిధి ఋణాలు రికవరీ ప్రతి ఒక్కరు పేటీఎం ద్వారా మాత్రమే జరిగేలా చూడాలని, ఎక్కడా నగదు లావాదేవీలు జరగకుండా చూడాలని తెలియజేయడం జరిగింది.అలాగే బ్యాంకు ఋణాలు, స్త్రీనిధి ఋణాలు రికవరీ లో 100 శాతంతో జిల్లా లో మొదటిస్థానం లో ఉండటం జరిగింది. బుక్ కీపింగ్ 100 శాతం, ఎస్ హెచ్ జి గ్రేడింగ్ లో 85% ఎ గ్రేడుతో జిల్లాలో ప్రథమ స్థానంలో రెడ్డిగూడెం మండలం ఉండటం జరిగింది. అందుకు గాను సీసీ లను, వివో ఏ లను అభినందించడం జరిగింది.అలాగే మహిళలు అందరూ పారిశ్రామిక వేత్తలు ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష, అందుకు గాను మహిళలు తయారు చేసే ప్రొడక్ట్ లను ఆన్లైన్ బిజినెస్ ద్వారా అమ్ముకునే సదుపాయాలు కల్పించడం జరిగింది, కావునా మహిళలు అందరూ ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని ఏ పీ ఎం బొలగాని రామకృష్ణ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎం ఎస్ ప్రెసిడెంట్ కె.శిరీష, ఎల్ సి, సిసి రమేష్, సి సి లు రత్నావలి, మణి, సుందరమ్మ, సిబ్బంది రమాదేవి, సురేష్, ఎంఎస్ ఓ బి సభ్యులు, అన్ని గ్రామాల వి వో ప్రెసిడెంట్ లు, వి వో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేపట్టిన యువత పోరును జయప్రదం చేయండి

## వైస్ ఎంపీపీ మహేష్ పిలుపు



**పమిడిముక్కల మార్చి 11 మేజర్ న్యూస్ :** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరును జయప్రదం చేయాలని వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పాలని కోరారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదని, చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని విమర్శించారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని, ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించి డాక్టర్లు,ఇంజినీర్లుగా స్థిరపడ్డారన్నారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోందని, తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదని పేర్కొన్నారు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మార్చి 12వ తేదీన వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పామర్రులోని కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి, అనంతరం మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయానికి చేరుకునే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొడమంచిలి మహేష్ పిలుపునిచ్చారు.



# కంపెనీ మూసివేసే పరిస్థితి వస్తే ఉద్యోగుల పరిస్థితి ఏమిటి..?

**గన్నవరం, మార్చి 11, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, ముస్తాబాద్ లోని రిలయన్స్ కంపెనీ వద్ద ఉద్యోగులు ఆందోళనకు దిగారు. కంపెనీలో అనిచేస్తున్న ఉద్యోగులకు గత రెండు నెలల జీతం ఇవ్వకపోగా హఠాత్తుగా కంపెనీ మూసివేస్తున్నాం అని యాజమాన్యం చెప్పడంతో కంపెనీ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. విధులు బహిష్కరించి సుమారు రెండు గంటల పాటు గేటు ముందు ఆందోళన చేసినా యాజమాన్యం నుండి సరైన హామీ రాకపోవడంతో ముస్తాబాద్ – విజయవాడ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దీనితో ఆ రోడ్డులో వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న గన్నవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఉద్యోగస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగస్తులు మాట్లాడుతూ రూల్స్ కి విరుద్ధంగా కంపెనీ నడుపుతున్నారన్నారు. మహిళా ఉద్యోగులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనిచెప్పి ఉద్యోగంలో చేర్చుకొని టార్గెట్ లు పెట్టి రాత్రి 8 గంటల వరకు పని చేయిస్తున్నారన్నారు. పని భారం అయినప్పటికీ తప్పక ఉద్యోగం చేస్తున్నా ప్రతి నెలా జీతం వేయడం ఆలస్యం చేస్తున్నారన్నారు. ఇప్పుడు ఏకంగా రెండు నెలలు జీతం ఆపడంతో పాటు నోటీస్ బోర్డ్ లో ఎటువంటి సమాచారం లేకుండా కంపెనీ మూసివేస్తే 200 మంది ఉద్యోగులు రోడ్డున పడాల్సివస్తుందన్నారు. గత కొద్దిరోజులుగా జీతం గురించి ఎవరైనా గట్టిగా మాట్లాడితే నో ఎంట్రీ పెట్టి జాబ్ నుండి తీసివేస్తున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న వారికి పీఎఫ్ గురించి ఊసే లేదన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి రెండు నెలల జీతం ఉద్యోగులకు ఇవ్వాలన్నారు. కంపెనీ మూసివేసే పరిస్థితి వస్తే ఉద్యోగుల పరిస్థితి ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నేడే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డలో 75 లక్షలతో పునర్ నిర్మించిన కనక దుర్గాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన మంగళవారం ఆగమ పండితులు నందివెలుగు బాలాజీ గురుకుల్ బ్రహ్మత్వంలో జరుగుతున్నాయి. ఉదయం యాగశాల ప్రవేశం, అంకురార్పణ, ప్రధాన కలశ వేదిక అర్చన, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్ట మహోత్సవాలను వేద మంత్రోచ్చారణలనడుమ నిర్వహించారు. సోమవారం ఉదయం 10. 39 నిమిషాలకు కనక దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట తో పాటు ధ్వజస్తంభ, గణపతి, వీరాంజనేయ స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్ర స్వామి, సింహ వాహనం, ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మండల వెంకటకృష్ణారావు తెలిపారు. అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. భక్తులు విరివిగా తరలివచ్చి స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొని తీర్థ అన్న ప్రసాదాలు స్వీకించాలని కోరారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ శిబిరం



**నందిగామ, మార్చి 11, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయాల్లో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భ, పడాయి బి శిక్షణా తరగతులు నిర్వహించారు, మంగళవారం నుండి మూడు రోజులపాటు అంగన్వాడి కార్యకర్తలకు ప్రీ స్కూల్ పిల్లలకు విద్యాబోధన, పోషణ మేధా అభివృద్ధి భాషాభివృద్ధిపలు అంశాలపై డిజిటల్ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకట రావమ్మ కరుణకుమారి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం :సీడీపీఓ లక్ష్మీ భార్గవి

**జగ్గయ్యపేట మార్చి 11 మేజర్ న్యూస్ :** ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య మీద మనసు లగ్నం చేయగలుగుతారని సిడిపిఓ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పునర్వినియోగ శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కిషోర దశలో బాలికలు తీసుకోవలసిన పలు జాగ్రత్తలు గురించి విశదీకరించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సహకార భారతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు జానకి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్న సేవలను వినియోగించుకోనీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ఆహ్వానితులు సహకార భారతి రాష్ట్ర మహిళా ప్రముఖ్ నళిని మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా ఆడపిల్లలు ఎదగాలని సూచించారు. కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల ప్రాజెక్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. నో ఫుడ్ వేస్ట్, ప్రాజెక్ట్ బాల సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. నేడు సుమారు లక్ష రూపాయలు విలువైన న్యాప్కిన్సుని పంపిణీ చేయడం జరిగిందన్నారు.రీ యూజబుల్




(పునర్ వినియోగించే ) శానిటరీ ప్యాడ్స్ ను 300 మంది బాలికలకు అందజేశామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ సహకారాన్ని అందించిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.స్త్రీ జీవితంలో రుతుక్రమం సాధారణమైన ప్రక్రియ అని, ఆ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, రాయపూడి వెంకటేశ్వరరావు ట్రస్ట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, ట్రస్ట్ మేనేజర్ పారాల రాము, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని పాదయాత్ర చేపట్టిన జన సైనికుడు




**పామర్రు మార్చి 11 మేజర్ న్యూస్ :** ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ జనసైనికుడు పిఠాపురంనకు పాదయాత్ర చేపట్టాడు. ఉయ్యూరుకు చెందిన గోపరాజు వినయ్ కుమార్ అనే జనసైనికుడు ఆటోమొబైల్ కార్మికుడిగా పనిచేస్తుంటాడు. కార్మికుల సౌకర్యార్థం ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఉయ్యూరు నుండి పిఠాపురం వరకు పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం ఈ పాదయాత్రలో భాగంగా పామర్రు చేరుకున్న అతను సెంటర్లో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడాడు. ఉయ్యూరులో రోడ్లకు ఇరుపక్కల పనులు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో పాటు తరచూ ప్రమాదాలకు గురవుతున్నామని ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు పిఠాపురం పాదయాత్ర చేపట్టానన్నారు. దీనిపై పవన్ కళ్యాణ్, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వినయ్ కుమార్ కోరారు.

## 10పరీక్షలకు 15 సెంటర్లు : ఎంఇఓ బాలాజీ

### ఓపెన్ టెన్త్‌కు ఏజీకేలో ప్రత్యేకంగా 1సెంటరు కేటాయింపు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 17వ తేది నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు గుడివాడ మండల విద్యాశాఖ అధికారి బి. బాలాజీ తెలిపారు. గుడివాడ అర్బన్, రూరల్లో 15 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంఇఓ వివరాలు వెల్లడించారు. ఎంఈఓ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఈ నెల 17వ తేది నుండి 31వ తేది వరకు జరుగుతాయన్నారు. రూరల్ మండలంలోని మోటూరులోని గురుకుల పాఠశాలలో 1 సెంటరు, అర్బన్ పరిధిలో పట్టణంలో 14 సెంటర్లు ఫాదర్ బియంకీ, మాంటిసోరిలలో 2 సెంటర్లు, ఏజికె, ఎస్పిఎస్, నలంద, ఎకెటిపి, విశభారతీ, విద్యాలయ, త్రివేణి, హోలీ క్రాస్, ఉషోదయ, బేతవోలులో కేంద్రాలు ఉన్నాట్టు చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 సెంటర్లులో సుమారు 2800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతునట్లు పేర్కొన్నారు. 15 సెంటర్లులో అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు, సిఎస్, డివో, ఇన్విజిలేటర్లు మొత్తం 170 మందిని నిమించడం జరిగిందన్నారు. ఓపెన్ టెన్త్ పరీక్షలు ఏజికెలో ప్రతేకంగా 1 సెంటరును కేటాయించినట్టు చెప్పారు. ఈ పరీక్షకు సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్టు తెలిపారు. పరీక్షలకు సక్రమంగా నిర్వహించేందుకు అధికారుల చూచనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఓ బాలాజీ తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీనే...



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేల కోట ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపికలో తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా మరోసారి రుజువైందని, ఎస్సీ, బీసీలను పెద్దల సభకు పంపిన ఘనత చంద్రబాబుకే దక్కిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవులను ఎంతో మంది హేమాహేమీలు ఆశించినా మాజీ స్పీకర్ ప్రతిభా భారతీ కుమార్తె గ్రీష్మ, బీసీ నాయకులు బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడులను పెద్దల సభకు పంపిన చంద్రబాబు బడుగులలకు తన ఇచ్చే ప్రాధాన్యత మరోసారి స్పష్టం చేశారన్నారు. బీసీల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారన్నారు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యతిస్తున్నారు అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యతను ఇస్తుందని, రెండు ఎమ్మెల్సీలు బీసీలకు, ఒకరు దళిత మహిళలకు కేటాయించి బడుగు బలహీన వర్గాల బాంధవుడిగా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ కిధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కర్ర సుధాకర్, బండే రాఘవ, బచ్చు రఘునాథ ప్రసాద్, దాసినేని శ్రీనివాసరావు, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ పత్రాలతో ఆస్తి కాజేయాలని చూస్తున్న చిత్తూరు ఎమ్మెల్యే

బాధితులు శంకర్ రెడ్డి, అపూర్వ రెడ్డి



విజయవాడ మేజర్ న్యూస్ : దొంగ పత్రాలు సృష్టించి కోట్ల రూపాయల విలువైన భూములను కాజేయాలని చిత్తూరు ఎమ్మెల్యే చూస్తున్నారని బాధితులు మెట్టుపల్లి శంకర్ రెడ్డి, అపూర్వ రెడ్డిలు ఆరోపించారు. మంగళ వారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌లో ముస్లింలకు సంబంధించిన స్థలం విషయంలో 40 కోట్లు అక్రమాలు జరిగాయని తెలిపారు. స్థానిక పేద ముస్లింలకు సంబంధించిన 40 కుటుంబాల ఆస్తిని ప్రస్తుత ఎమ్మెల్యే ఎం షాజహాన్ భాష దొంగ పత్రాలు సృష్టించి కాజేయాలని చూస్తున్నారన్నారు. 2003 నుంచి 2024 వరకు వక్ఫ్ బోర్డు సభ్యుడుగా ఉండి ఇప్పుడు వారి కొడుకుని సభ్యుడిగా చేసి లక్షల కొద్ది అద్దెలు వసూలు చేస్తున్నారు. ఎమ్మెల్యే అనుచరులకు స్థలాలను అద్దెకు ఇచ్చి దానిని మళ్లీ వారే వేరే వారికి సబ్ లీజుకి ఇచ్చి దాదాపు 20 లక్షలు అద్దెలు ప్రతినెల వసూలు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వాళ్లు మాకు న్యాయం చేయట్లేదు. పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇద్దామని వెళ్తుంటే మమ్మల్ని వేధిస్తున్నారు. ముస్లింలకు సంబంధించిన స్థలాలే ఆయన టార్గెట్ అని, అటవీ శాఖకు సంబంధించిన స్థలంలో అక్రమంగా నాలుగు అంతస్తుల బిల్డింగ్ కట్టించుకున్నాడన్నారు. వక్ఫ్ బోర్డ్ సంబంధించిన ఆస్తులకు ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా చేయాలని కోరారు. వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఆస్తుల విషయంలో దందా జరుగుతోంది. ప్రతి అక్రమ కట్టడాల్లో ఎమ్మెల్యే పాత్ర ఉందని చెప్పినా అధికారులు కూడా పట్టించుకోవటం లేదన్నారు. ఎమ్మెల్యే కి ప్రభుత్వం మీద గాని, న్యాయవ్యవస్థ మీద గాని నమ్మకం లేదన్నారు. ఎదురు తిరిగిన కుటుంబాలను అంతం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆయన మాట వినని అధికారులను తప్పిస్తున్నారు లేదా ట్రాన్సఫర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు తన కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు ను వేడుకుంటున్నామని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మంది వ్యక్తులకు జరిమానా

విజయవాడ క్రైం, మార్చి 11, మేజర్ న్యూస్ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సీపీ ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో మంగళవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 21 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యూడి షల్ మెట్రో పాలిటన్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 21 మందిలో ఐదు మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# అపార్థం చేసుకున్నా క్షమించండి..

## గృహిణి మేకల సుభాషిని వివరణ



విజయవాడ మేజర్ న్యూస్ : విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా, విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తిలపై ఆరోపణలు కేవలం అపార్థం చేసుకోవటం వలనే చేశానని వాంబేకాలనీ కి చెందిన గృహిణి మేకల సుభాషిని వివరణ ఇచ్చారు. వాంబే కాలనీ హెచ్ బ్లాకు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేకల సుభాషిని మాట్లాడుతూ అత్త, మామ, భర్తల వేధింపుల కారణంగా ఇటీవల తన కూతురితో కలిసి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తిలపై ఆరోపణలు కేవలం అపార్థం చేసుకోవటం వలనే చేశానని స్పష్టం చేశారు. గత కొన్ని ఏళ్ళుగా నా భర్తతో, అత్తమామలతో గొడవలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల వ్యవహారంలో కూడా వివాదాలు జరిగాయన్నారు. తనకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ ను,ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పెద్దమనుషుల సూచనలు సలహాలు మేరకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ను కలిసి తన సమస్యను విన్నవించుకోగా విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి వద్దకు వెళ్లమని ఎమ్మెల్యే బోండా ఉమా సలహా ఇచ్చారన్నారు. విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత చక్రవర్తి తన కుటుంబ సభ్యులతో, భర్త కుటుంబ సభ్యులతో పలుమార్లు చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. తన భర్త, అత్తమామలు, గొర్తి శ్రీనివాస చక్రవర్తి పేరును పదే పదే వాడి మాకేం భయంలేదు మా వెనక గొర్తి చక్రవర్తి ఉన్నాడు అని చెప్పడంతో వారిని తప్పుగా అర్థం చేసుకొని తాను ఆత్మహత్య చేసుకునే సమయంలో తీసిన సెల్ఫీ వీడియోలో గొర్తి చక్రవర్తి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ పేర్లను ప్రస్తావించడం జరిగిందని స్పష్టం చేశారు. తన భర్తతో అత్తమామలతో జరుగుతున్న గొడవలు వివాదాల నేపథ్యంలో నా ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించిందని రక్త శాతం కూడా 4 శాతం ఉండటం, ఆత్మహత్య చేసుకునే సమయంలో తాను పూర్తి స్పృహలో లేనని తనకు అన్యాయం జరిగిందనే బాధలో ఎమ్మెల్యే బోండా ఉమా శ్రీనివాస చక్రవర్తి పేర్లను ప్రస్తావించవలసిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. హాస్పటల్ నుంచి బయటికి వచ్చిన తర్వాత తాను నిజం తెలుసుకొని ఎమ్మెల్యే బోండా ఉమా, శ్రీనివాస చక్రవర్తి గార్ల ప్రమేయం లేదని నిర్ధారణకు రావడం జరిగిందని చెప్పారు ఒక డిజిటల్ మీడియా సంస్థకు చెందిన వ్యక్తి తనతో శ్రీనివాస చక్రవర్తి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా పేర్లను చెప్పాలని బలవంతంగా పదే,పదే ఒత్తిడి తెచ్చారన్నారు. తన కుటుంబ తగాదాలు ఆస్తి విషయంలో జరుగుతున్న వివాదాలలో ఎమ్మెల్యే బోండా ఉమా, శ్రీనివాస చక్రవర్తికి ఏ విధమైన సంబంధం లేదని తెలియజేశారు. ఎమ్మెల్యే బోండా ఉమా శ్రీనివాస చక్రవర్తి నాకు న్యాయం చేయాలని శతవిధాల ప్రయత్నం చేశారని వారిపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నా భర్త అత్తమామలపై పోలీసులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని పిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బోండా ఉమా తో కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని ఆమె కోరారు. సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ శ్రీనివాస చక్రవర్తి పేర్లను బలవంతంగా చెప్పించిన ఆ మీడియా ప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆమె కోరారు.

# నెల రోజులు అవుతున ఎఫైర్ చేయలేదు



విజయవాడ మేజర్ న్యూస్ : రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఉద్యోగి, (బి.యస్.ఎన్.ఎల్) లో మహిళా ఉద్యోగి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ముసుగులో సామాన్య ప్రజల వద్ద కోట్ల రూపాయల మోసానికి పాల్పడ్డారని యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా మీడియా అధ్యక్షులు షేక్ సయ్యద్ మీరా అన్నారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రభుత్వ ఉద్యోగులు మోసాలకు పాల్పడ్డారని, కోట్ల రూపాయలు అమెరికాలో పెట్టుబడిగా పెట్టారని కేసు పెడదాము అని తిరుపతి డిస్ట్రిక్ పోలీసులను ఆశ్రయిస్తే సహకరించ లేదన్నారు. ఈ విషయంలో హైకోర్టులో రిట్ చేశామని, ప్రభుత్వ ఉద్యోగాలను అడ్డం పెట్టుకొని సామాన్యు లను మోసం చేస్తు, కోట్లు దండుకుంటున్నారన్నారు. ఈ మోసాలు పోలీస్ దృష్టికి తీసుకెళ్లిన ఎఫ్ఐఆర్ చేయట్లేదన్నారు. ఆస్తికోసం తల్లి గొంతు కోసి చంపి శిక్ష పడి మూడు నెలల బెయిల్ పై బయటికి వచ్చి ఇక్కడ అన్నను చంపాలని చూస్తున్నాడు. ఈ విషయనీ తిరుపతి ఎస్పికి,డిఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళ పట్టించుకోలేదని, పోలీస్ అధికారులలో కొందరు నిందితుడికి సహకరిస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ కొట్టుబడిపోయిందన్నారు. పోలీసులు బాధ్యతగా ఉంటేనే ప్రజలు భద్రతతో ఉంటారని, పోలీసులలో మార్పు రావాలని, ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో ఉన్న దొంగలు కోట్ల అవినీతి సొమ్ముతో బిట్ కాయిన్స్ బిజినెస్ చేస్తున్నారన్నారు. ఈ అవినీతిపై తిరుపతి డిస్ట్రిక్ట్ ఎస్పీ కి కంప్లైంట్ చేశామని, ఎస్పి ఈస్ట్ పోలీస్ సీఐ రామకృష్ణ నెల రోజులు అవుతున ఎఫైర్ చేయలేదని, ఈ విషయని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకు వెళ్తాను అని ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వంపై జడ శ్రావణ్ కుమార్ ఫైర్



విజయవాడ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం పై జై భీమ్ భారత్ రావు పార్టీ వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కూటమి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పొలిటికల్, ఫైనాన్స్, లా&ఆర్డర్ నష్టపోయిందనీ జడ శ్రావణ్ దుయ్యబట్టారు. విజయవాడలోని జై భీమ్ రావు భారత్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాలు లేవనీ యువత, నిరుద్యోగులు తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని అన్నారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం ఏంటనీ ప్రశ్నించారు. గత ఐదేళ్ల నారా లోకేష్ ఇబ్బంది పడొచ్చు కానీ న్యాయపరంగా ఎదుర్కోవాలి తప్ప కక్ష సాధింపు మంచిది కాదని జడ శ్రావణ్ హితవు పలికారు. అధికారం చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు చేయకూడదనీ, రెడ్ బుక్ సంస్కృతి మంచిది కాదనీ జడ శ్రావణ్ హెచ్చరించారు. రెడ్ బుక్ పక్కన పెట్టాలని కూటమి నేతలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎందుకు సమకూర్చలేదని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో 13 లక్షల కోట్ల అప్పు ఉందని సాక్షాత్తు ఇప్పటి ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల ఊదర గొట్టారని, ఇపుడు అధికారంలోకి రాగానే మొత్తం 3,93,000 కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉందని మాట్లాడుతున్నారని అన్నారు. మంత్రి లోకేష్ రెడ్ బుక్ పక్కన పెట్టి నిరుద్యోగులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. లోకేష్ ట్రైబల్ ప్రాంతాల్లో జీఒ 3 నీ రిస్టోర్ చేయాలని జడ డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొత్తం 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒకరోజు సనాతన ధర్మం అంటారు..మరో రోజు ముస్లిం,క్రిస్టియన్ అంటారనీ ఆయనకే క్లారిటీ లేదన్నారు.అమరావతి కోసం తాను పోరాటం చేశాననీ.. అమరావతి ఉద్యమంలో అరెస్ట్ సైతం అయ్యాననీ జడ శ్రావణ్ తెలిపారు.. చంద్రబాబు అరెస్ట్ సమయంలో నారా లోకేష్ కి మొట్టమొదటిగా మద్దతు తెలిపిన వ్యక్తిని తానని అన్నారు. వైసీపీ నేతలపై కక్ష సాధింపు మంచిది కాదన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగం చేత పట్టుకొని పరిపాలన చేయాలి తప్ప కక్ష సాధింపు రాజకీయాలు తగవని జడ అన్నారు...లేదంటే 2024 ఎన్నికల్లో వైసీపీ కి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి. పడుతుందనీ జడ ఎద్దేవా చేశారు. అధికారం,ధన బలంతో విర్రవీగడం మంచిది కాదనీ,ప్రజలు అంత ఆషామాషీగా లేరనీ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోందనీ... జగన్ ప్రభుత్వంలో వైసీపీ నేతలపై పెట్టిన కేసులు విత్ డ్రా చేసుకుంటే కూటమి నేతలు అపుడు గగ్గోలు పెట్టలేదా అన్నారు...జగన్ ప్రభుత్వాన్ని అపుడు కూటమి నేతలు మరి ఇపుడు చంద్రబాబు, పవన్ పై ఉన్న కేసులు విత్ డ్రా చేసుకోవడం తప్పుకాదా అని ప్రశ్నించారు. మీరు చెప్పే నీతులు.... ఎదుటి వారు చెబితే బూతులా అంటూ కూటమి ప్రభుత్వంపై జడ శ్రావణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కుప్పంలో చంద్రబాబుపై దాడి జరిగినపుడు తాను కలిశాననీ, ఆసమయంలో జగన్ ప్రభుత్వంలో స్టేట్ టెర్రరిజం స్పాన్సర్డ్ అమలులో ఉందని తనతో చంద్ర బాబు స్వయానా అన్నారని గుర్తు చేశారు. మరి ఇపుడు ఏమి జరుగుతోందనీ ప్రశ్నించారు.. వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంలోకి వెళ్ళగానే సత్పీసులు అయ్యారనీ ఇలాంటి రాజకీయాల వలన ప్రజలు పార్టీలపై విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదనీ దానికి కారణం చంద్రబాబు.. జగన్ అన్నారని, మళ్ళీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అని పారిశ్రామిక వేత్తలు భయపడిపోతున్నారనీ తెలిపారు. ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం పరిపాలన అందించాలని కోరుతున్నాననీ, సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం త్వరగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేదంటే తప్పకుండా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని కూటమి ప్రభుత్వం పై పోరాటం చేస్తాం అని హెచ్చరించారు.జగన్ మోహన్ రెడ్డిని సైతం కలుస్తాననీ.. రాష్ట్రఅభివృద్ధి... ప్రజల కోసం నేను కూటమి ప్రభుత్వంపై పోరాడుతాననీ జడ శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.

# కోదండ రామాలయంలో బంగారు వెండి నగలు చోరీ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామ పంచాయతీ శివారు శీలంవారిపాలెంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో దొంగతనం జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మంగళవారం తెలిపారు. స్థానికులు అందించిన వివరాల మేరకు శీలంవారిపాలెం

## రూ. 4లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు అపహరణ

రామాలయంలో మైక్ పెట్టడానికి కమిటీ సభ్యులు, పూజలు నిర్వహించడానికి అర్చకులు ముక్తేవి విష్ణువర్ధన్ యధావిధిగా వెళ్లేసరికి దేవాలయం తలుపులు తెరచి వున్నాయి. అనుమానం వచ్చి పరిశీలించగా రామాలయం మెయిన్ గేట్, అంతరాలయం తలుపుల తాళాలు పగలుగొట్టి ఉండటంతో పాటు ఆలయంలో సామానులు చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగినట్లు అనుమానంతో ఇతర కమిటీ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఘంటసాల ఎస్సై కె.ప్రతాప్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆలయం లోని సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడుకు ఉన్న నాలుగు వెండి కిరీటాలు, సీతమ్మ వారి రెండు సూత్రాలు ఉన్న బంగారు మంగళసూత్రం, రాముల వారికి వేసిన వెండి జద్యం, వెండి బొట్టు, పళ్లెం, వెండి తుటారం (శటగోపం) సుమారు రూ. 4 లక్షలు విలువైన వస్తువులు ఆపహరణకు గురైనట్లు కమిటీ సభ్యులు పిర్యాదులో పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**క్లూస్ టీమ్ పరిశీలన :** శీలంవారిపాలెం రామాలయంలో జరిగిన దొంగతనం సమాచారంతో పోలీసులు మచిలీపట్నం నుంచి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు.

# మత్స్య సంపద యూనిట్లు సజావుగా నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మత్స్య సంపద యూనిట్లు సజావుగా నెలకొల్పుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో మత్స్య సంపద యూనిట్లు నెలకొల్పుటకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన 2020-21 సంవత్సరంలో మొదలై 2023-24 సంవత్సరంతో ముగుస్తోందన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2.60 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో పడవలు, వలలు, చేపల కియోస్కుల నిర్మాణం, ఐస్ పెట్టెల మూడు చక్రాల వాహనాలు, చేపల పట్టు పరికరాలు, రిటైల్ మార్కెట్లు తదితర 812 పశుసంపద యూనిట్లు మంజూరు చేసిందన్నారు. అందులో ఇదివరకే 210 యూనిట్లు ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన యూనిట్లను గుర్తించిన లబ్ధిదారులకు మంజూరు చేస్తూ ఆమోదం తెలిపామన్నారు. లబ్ధిదారులు యూనిట్లను తప్పనిసరిగా నెలకొల్పేందుకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. లబ్ధిదారులు తమ వాటా చందాను చెల్లించేలా చొరవ చూపాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సిహెచ్ నాగబాబు, డిటి డబ్ల్యుఓ ధూర్జటి ఫణి, డి ఆర్ డి ఏ పి డి హరిహర నాథ్, జెడ్పిసిఈఓ కన్నమ నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, మత్స్యశాఖ ఏడీలు రమేష్,ప్రసాదు, ప్రతిభ పలువురు ఎఫ్ డి ఓ లు పాల్గొన్నారు.



## ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో మార్చి 14 పిఠాపురం లో జరుగనున్న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభను పురస్కరించుకుని మచిలీపట్నం నియోజకవర్గ జన శ్రేణులతో సన్నాహక సమావేశాన్ని బండి రామకృష్ణ నిర్వహించారుఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ పిఠాపురంలో 12 వ ఆవిర్భావ సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని మచిలీపట్నం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున జనసేన పార్టీ శ్రేణులు సభలో పాల్గొనేందుకు బస్సులు,కార్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు 10 లక్షల మంది సభకు హాజరవు తారని అంచనాలు ఉన్నాయని తెలిపారు. ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వాడకం నియంత్రించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వాడకం నియంత్రించడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై క్షేత్రాధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం రాను రాను ఎక్కువై మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లుతోందన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకంపై దుష్పరిణామాలను ప్రజలకు, ప్లాస్టిక్ విక్రయించే దుకాణదారులకు, వ్యాపారస్తులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు. ఈనెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలు, వ్యాపారస్తులు నుండి స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కప్పులు, కవర్లు, గ్లాసులు ఒకచోట పోగు చేయాలని వాటిని పంచాయతీ వాహనాల ద్వారా సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించాలన్నారు. పర్యావరణహితమైన గుడ్డ సంచులు, కాగితపు సంచులు ఏ దుకాణంలో అమ్ముతున్నారో వారిని గుర్తించి కృష్ణ యోధులుగా పురస్కారాలను, ధ్రువీకరణ పత్రాలు అందజేసి సన్మానించాలన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపుదిద్దుకునేందుకు ప్రజలను దుకాణదారులను ప్రోత్సహించాలన్నారు. అన్ని దుకాణాల్లో ఇకపై ప్లాస్టిక్ కవర్లు ఇవ్వబడవు అని నోటీసు బోర్డు ప్రజలకు కనపడేలా ప్రదర్శించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు ఒక సంచి తమ వెంట తెచ్చుకునేలా గతంలో ఉన్న అలవాటును మరలా ఒకసారి గుర్తు చేయాలన్నారు. కొత్తగా వ్యాపారానికి సంబంధించిన లైసెన్సులు జారీ చేసే సమయంలో తప్పనిసరిగా ప్లాస్టిక్ కవర్లు కప్పులు, గ్లాసులు వాడమని నిబంధన విధించాలన్నారు. అంతేకాకుండా వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహించే సమావేశాల్లో కూడా ప్లాస్టిక్ మంచినీటి సీసాలు (వాటర్ బాటిల్స్) బదులుగా గాజు లేదా కాగితంతో తయారుచేసిన పర్యావరణహితమైన వస్తువులనే తప్పనిసరిగా వాడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్, డిపిఓ అరుణ పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డి ఎల్ డి ఓ లు పాల్గొన్నారు.



### బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ నానుడిని

# కూటమిపాలన నిజం చేసింది

**గుడివాడ, మేజర్ న్యూస్ :** మోసాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువతను కూడా మోసం చేసిందని వైఎస్ఆర్ నాయకులు మండలి హనుమంతరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేది మచిలీపట్నంలో నిర్వహించే యువత పోరు ధర్నా పోస్టర్లను గుడివాడ భయ్యా వారి వీధిలో మండలి హనుమంతరావు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. అనతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతిపై చంద్రబాబు సర్కారు మాట తప్పిందని మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరాడేందుకు యువత పోరు పేరిట నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు మెరుగుమాల కాళీ, తులిమిల్లి యెషయ్య, పాలేటి చంటి, వెంపటి సైమన్, మట్టా జాన్విక్టర్, షేక్ సయ్యద్, మాదాసు వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 108 సార్లు హనుమాన్ చాలీసా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరాశపేట సువర్చల సమేత ఆంజనేయ స్వామి దేవాలయంలో 108 చాలీసా సుహాసినిలతో నిర్వహించారు. నెలలో రెండో మంగళవారం పురస్కరించుకుని స్వామివారి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తిక్కిశెట్టి రామ్మోహన్ రావు ఎండోమెంట్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర @ 2047 గోడపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం(పి4)తో ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో స్వచ్ఛ ఆంధ్ర @ 2047 గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర @ 2047 దిశగా ముందడుగు వేస్తుందని, సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి- 4 మోడల్ - ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10 శాతం తెలుగు ప్రవాసులు, అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రజల విలువైన అభిప్రాయాన్ని స్కాన్ ద్వారా గాని https://swarnandhra.ap.gov.in/P4 లింక్ ద్వారా గాని అందించడానికి ఈనెల 25వ తేదీ వరకు ప్రజల భాగస్వామ్యం సంప్రదింపు కాలపరిమితిగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఉగాది రోజున పి-4 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సిపిఓ గణేష్ కృష్ణ, సమాచార శాఖ ఉపసంచాలకులు యమ్ వెంకటేశ్వర ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 20లోగా ఐగాట్ కర్మయోగి కోర్సులను పూర్తిచేయాలి



### నిరంతర స్వీయ అభ్యసనంతో సమర్ధవంతంగా విధుల నిర్వహణ

### అధికారులకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 11, మేజర్ న్యూస్ :** ఆధునికతకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించాలన్నా.. భవిష్యత్తు కార్యాచరణకు సర్వసన్నద్ధంగా ఉండాలన్నా నిరంతర అభ్యసన అవసరమని.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కర్మయోగి భారత్ ద్వారా అందించే ఆన్‌లైన్ కోర్సులను ఈ నెల 20వ తేదీలోగా పూర్తిచేసి, సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్డీపీఎస్) సీనియర్ సలహాదారు ఎం.వెంకటేశ్వరస్వామితో కలిసి ఐగాట్ కర్మయోగి కోర్సులపై వివిధ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ తాను కూడా ఇటీవల మూడు కోర్సులను పూర్తి చేయడం జరిగిందని.. జిల్లా పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఈ కోర్సులను పూర్తిచేయాలన్నారు. సీఎఫ్ఎంఎస్‌తో అనుసంధానించిన మొబైల్ నంబర్‌తో https://igotkarmayogi.gov.in/#/ వెబ్‌సైట్లో లాగిన్ అయి హార్ట్ ఇన్ గవర్నెన్స్, కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్, ఓరియెంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ కోర్సులు పూర్తిచేయొచ్చన్నారు. మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కూడా ఈ కోర్సులు పూర్తిచేయొచ్చని తెలిపారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి కర్మచారి నుంచి కర్మయోగిగా మారి సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు వీలుకల్పించే ఆన్‌లైన్ స్వీయ అభ్యసన సర్టిఫికెట్ కోర్సుల వివరాలను వెంకటేశ్వరస్వామి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ మూడు కోర్సులను 90 నిమిషాల వ్యవధిలో చాలా తేలిగ్గా పూర్తిచేయడం ద్వారా కర్మ పాయింట్లు సాధించవచ్చని, ఉత్తమ ప్రతిభ చూపిన కర్మచారిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాడ్జెట్స్, రివార్డులు, సర్టిఫికేట్లతో పాటు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు బహుమతి కూడా ఉంటుందని వివరించారు. ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావు మార్గనిర్దేశకత్వంతో కోర్సుల పూర్తికి ఉద్యోగులకు సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

# నగరంలోని మ్యాన్ హోల్స్ అన్ని రోడ్ లెవెల్‌లో ఉండాలి





**విజయవాడ కార్పొరేషన్, మార్చి 11, మేజర్ న్యూస్ :** నగరంలోని మ్యాన్ హోల్స్ అన్ని రోడ్ లెవెల్‌లో ఉండాలి అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం తన పర్యాటంలో భాగంగా కేదారేశ్వరపేట వాటర్ ట్యాంక్, పూర్ణానంద పేట, బాప్తిష్ట పాలెం, ఖుద్దుస్ నగర్, పెజోని పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న మాన్ హోల్స్ అన్ని అధికారులు పర్యటించి రోడ్ లెవెల్‌లో ఉంచాలని, సైడ్ డ్రెయి న్లన్నీ ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేసుకుంటూ నగరంలో ఉన్న డ్రైనలలో పూడి కలు తీయాలని, కల్వర్ట్ మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెలగపూడి లక్ష్మణ దత్తు ప్రాథమిక పాఠశాల పర్యటించి అక్కడున్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలని కల్పించాలని మరుగుదొడ్లు, నీటి సరఫరా, పరిశుభ్రత కచ్చితంగా ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చూసుకుంటూ ఉండాలని అన్నారు. ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు తరచుగా యంఎల్ ఆయిల్ కాలువల్లో స్ప్రే చేసుకుంటూ, ప్రజలకు డ్రై డే గురించి అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసరాల్లో ఉన్న నీటిని, నిల్వ లేకుండా చూసుకోవాలని, కల్వర్ట్ వద్ద ఫకింగ్ చేసుకుంటూ నిరంతరం యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ప్రజలకు వచ్చే ఆహారంలో నాణ్యత నిరంతరం పరీక్షించాలని. నిర్ణీత టోకెన్లు ఇస్తున్నారా లేదా, మరుగుదొడ్లు, నేటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మచిలీపట్నం పార్లమెంటరీ అంగన్వాడీ డ్వాక్రా అధ్యక్షురాలు పొదిలి లలిత



**గన్నవరం, మార్చి 11, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంగన్వాడి సంక్షేమం అభివృద్ధియే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అంగన్వాడీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మచిలీపట్నం పార్లమెంటరీ అంగన్వాడీ డ్వాక్రా అధ్యక్షురాలు పొదిలి లలిత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే అంగనవాడి సిబ్బంది పోరుబాట పట్టనున్నారని సాక్షి పేపర్లో వచ్చిన కల్పిత కథనానికి స్పందించి నిజ నిజాలు తెలుసుకుని వాస్తవాలు వ్రాయాలని అన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటరీ అంగన్వాడి డ్వాక్రా అధ్యక్షురాలు పొదిలి లలిత మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని సుమారు లక్షా పదిహేనువేల మంది అంగన్వాడీల యొక్క మనోభావాలను పరిగణలోనికి తీసుకొని గ్రాట్యుటిని అమలు చేసి 62 సం.లు వయోపరిమితిని పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది. గత వైకాపా పాలనలో అంగన్వాడీలు 43 రోజులు రోడ్లమీద నిరసన దీక్షలు చేసినా కూడా జగన్ రెడ్డి నుండి ఎటువంటి హామీ కానీ స్పందన కానీ లేదు.. పైగా మీ నిరసనలు నిర్వీర్యం చేసి ఎస్మా చట్టం ఉపయోగించి మిమ్మల్ని అన్ని రకాలుగా నిర్బంధించి ఇబ్బంది పెట్టి మోసం చేసిన ఘనుడు జగన్ రెడ్డి. గ్రాట్యుటీ అన్నాడు కానీ దానిని ఆచరణలోకి తీసుకురాని అసమర్ధుడు జగన్ రెడ్డి అని అంగన్వాడీలు తెలుసుకోవాలి. గత ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా మీకు జీతం పెంచకపోగా తెలంగాణతో పాటు మీకు జీతాలిస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి మిమ్మల్ని మోసం చేసిన పరిస్థితి వాస్తవం కాదా..? చివరికి అంగన్వాడీల స్కూళ్ళని, అంగన్వాడీల వ్యవస్థనే నిర్వీర్యం చేసారని అన్నారు. గతంలో 2014 నుండి 19 వరకు తెలుగుదేశం అధికారంలో ఉండగా అంగన్వాడీల సమస్యలపై తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ ద్వారా చర్చల ఫలితంగానే ఆనాటి సీఎం చంద్రబాబు మన సమస్యలపై స్పందించి రెండు సార్లు జీతాలు పెంచడం జరిగింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 18800 అంగన్వాడీ భవనాలు కట్టించి అన్ని సౌకర్యాలు కల్పించి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం సకాలంలో అందించినటువంటి ఘనత అప్పటి సీఎం చంద్రబాబుది.

సిఐటియు యూనియన్ వాళ్ళకి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ స్వార్ధ ప్రయోజనాల కొరకు కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేయొద్దు... అంగన్వాడీలను రోడ్డుకీడ్చటం తగదు. ఏ ప్రభుత్వంలో మీకు న్యాయం జరిగిందో అంగన్వాడీలు ఆలోచించుకోవాలి. మీకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్‌తో పాటుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుండి వచ్చే పథకాలన్నీ అంగన్వాడీలకు వర్తించేలా తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం డ్వాక్రా అంగన్వాడి అధ్యక్షురాలు కంభంపాటి లక్ష్మి, గన్నవరం బిఎల్ఎ తుమ్మల నాగ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అవనిగడ్డలో రక్షిత మంచి నీటి పథకాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ట్యాంకును శుభ్రపరచడం, క్లోరినేషన్ చేసిన తేదీలను సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా ట్యాంక్‌ను శుభ్రపరిచి ప్రజలకు మంచినీటిని అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి సూచించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బంది, ఎంపీడీవో తదితరులు కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

## మంగో మార్కెట్‌లో ఫైర్ సేఫ్టీ పరిశీలించిన అధికారులు



**విజయవాడ కార్పొరేషన్, మార్చి 11, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మ్యాంగో మార్కెట్లో ఫైర్ సేఫ్టీ ను వీఎంసి ఫైర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాంగో మార్కెట్ లో గల అన్ని కోల్డ్ స్టోరేజ్ లను విచ్చేసి వాటికి కావాల్సిన అగ్నిమాపక చర్యలు తీసుకోవాల్సిందిగా ఇదివరకే అక్కడున్న వ్యాపారస్తులకు వియంసి ఫైర్ సిబ్బంది తెలియజేయగా, వారు పటిష్టమైన అగ్నిమాపక చర్యలు తీసుకున్నారా లేదా వంటి విషయాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్నిమాపక చర్యలు తీసుకొని వ్యాపారస్తులకు, సత్వరమే తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై ఎంపిడిఓ సారధి ఇంటింటి అవగాహన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలో రోజుకో గ్రామంలో చెత్త సేకరణపై ఇంటింటి అవగాహన చేస్తున్నారు గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. విజయసారధి. మంగళవారం గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ ఏరియాలో కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావుతో కలసి ఇంటింటికీ వెళ్ళి చెత్తలను రోడ్లపైన, చెత్త కుండీల్లో వేయకుండా ఇంటి పెరటిలోనే తడిచెత్త, పొడిచెత్త, హానికర చెత్తలను వేరువేరు చెత్త బుట్టలలో నిల్వచేసి, వాటిని సేకరణ సిబ్బందికి విడివిడిగా అందించుట గురించి, తడి,పొడి, హానికర చెత్తలను సంపద తయారీ కేంద్రాలకు తరలించి, కంపోస్టు, వర్మీ కంపోస్టు తయారీ ద్వారా వనరుల నిర్వహణ గురించి యువతులు, మహిళలకు వివరిస్తూ, సక్రమ పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాల పరిశుభ్రతతో స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ జిల్లా, స్వచ్ఛ ఆంధ్ర సాధనకు సహకరించాలని ఎంపిడిఓ సారధి కోరారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న చెత్త సేకరణను పరిశీలించి పలు సూచనలు చేసారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999